# నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...!

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :186 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 04-12-2024 పేజీలు :4 వెల : 2రూ


# ఇది కదా కావాల్సింది..




**నమస్తే హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ వస్తోంది.. తాజాగా.. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ప్రభుత్వం అదిరిపోయే అప్డేట్ ఇచ్చింది.. డిసెంబర్ మొదటి వారంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.. డిసెంబరు రెండో వారం నాటికి లబ్ధిదారులకు ఉత్తర్వులు విడుదల చేసేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. దీనిలో భాగంగా మొదటి విడతగా నిరుపేదలకు ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఈ క్రమంలోనే.. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అదిరిపోయే న్యూస్ చెప్పారు. ఈనెల 5నుంచి ఇందిరమ్మ ఇళ్ల యాప్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు.. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే .. ఇందిరమ్మ ఇళ్లు అని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా 4.5లక్షల ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే నాలుగేళ్లపాటు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కొనసాగుతోందన్నారు. త్వరలోనే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి తెలిపారు. వీటికోసం ఇప్పటికే.. 3వేల కోట్లను కేటాయించామని.. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను నియమించినట్లు తెలిపారు. ఇక, సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఇప్పటికే రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వడ్లకు 250 రూపాయలు బోనస్ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు 500 రూపాయలు బోనస్‌గా ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఆతర్వాత అభివృద్ధి పైనే దృష్టి పెట్టినట్లు మంత్రి చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి వారిలో నమ్మకాన్ని పెంచుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు.ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి ప్రసంగించారు.

# ఇక ఆ సమస్య తీరిపోనుందా..!



**నమస్తే హైదరాబాద్ :** నరకం అంటే ఏందో హైదరాబాద్ మహానగర వాసులు భారీ వర్షం వచ్చిన ప్రతిసారీ ప్రత్యక్షంగా చూస్తారు..! అది వరద నీరు స్తంభించడం కావచ్చు, ట్రాఫిక్ జామ్‌లో గంటలపాటు చిక్కుకుపోవడం కావచ్చు..! ఇది ప్రధాన జంక్షన్లలో ప్రతిసారి జరుగుతున్న తంతు. ఈ సమస్యలన్నిటికీ చెక్ పెట్టేందుకు తెలంగాణ సర్కార్ గ్రేట్ హైదరాబాద్ లో భారీవరద నీటి సంపుల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది%అభివృద్ధిలో హైదరాబాద్ మహానగరం దూసుకుపోతుంది. కానీ భారీ వర్షం వచ్చినప్పుడు హైదరాబాద్ మహానగరంలో ఉండే పరిస్థితి దారుణం. గ్రేటర్ లో భారీ వర్షం వచ్చిన ప్రతిసారీ మెయిన్ మెయిన్ సెంటర్లన్ని వరద నీటితో నిండిపోతాయి. రోడ్లు కాస్తా చిన్నపాటి చెరువుల మారిపోతాయి. అది ఒకటో రెండో ప్రాంతాల్లో కాదు హైదరాబాద్ మహానగరంలో ఏకంగా 143 ప్రధాన ప్రాంతాల్లో ఉన్న పరిస్థితి ఇది. ఇంకేముంది ఎక్కడి వాహనాలు అక్కడే అయిపోతాయి%ా% ఒక్క వాహనం ముందు కదిలితే ఒట్టు.. ఇలా ఎక్కడి వాహనాలు అక్కడ కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ లోనే ఇరుక్కుపోతాయి. ఎక్కడినుంచి ఎక్కడికి పోవాలన్నా అరగంటలో వెళ్లే ప్రయాణం ఐదు గంటల పాటు సాగుతుంది. నరకం అంటే ఇదే మరి. నగర జనాభా రోజురోజుకు పెరిగిపోతుంది ట్రాఫిక్ లో వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు అంతకంతకు పెరిగిపో తుంది. దీనికి తోడు భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి ట్రాఫిక్ సమస్యలు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు పెద్ద సవాల్ విసిరుతున్నాయి.

# టెన్షన్ టెన్షన్



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో చెరువులపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న సంచలన నిర్ణయమే హైడ్రా . ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న చాలా అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేసింది. రాష్ట్ర చరిత్రలోనే హైడ్రా ఏర్పాటు చేసిన 100 రోజుల వ్యవధిలోనే 300 అక్రమ నిర్మాణాలకు పైగా నేలమట్టం చేసింది. ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం జూలై 19వ తేదీన హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో 99ను తీసుకువచ్చింది. దీంతో జూలై 26 నుంచి కూల్చివేతలను మొదలుపెట్టింది హైడ్రా. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చివేసింది. 100 రోజుల్లో 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగింది. జీహెచ్ఎంసీతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు మామూలుగా లేదు. హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో దేశవ్యాప్తంగా హైడ్రా పేరు మారుమోగిపోయింది. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో ఇవాళ(మంగళవారం) హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అల్మస్‌గూడాలో కబ్జాకు గురైన పార్కును హైడ్రా అధికారులు కాపాడారు. పిల్లల ఆట పరికరాలను తొలగించి ఆ స్థలం తనదంటూ ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేయడంతో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్థానికంగా లేఅవుట్లను పరిశీలించి.. పార్కు స్థలంగా హైడ్రా అధికారులు గుర్తించారు. కంటైనర్ తొలగించి పార్కు స్థలాన్ని కాలనీవాసులకు హైడ్రా అధికారులు అప్పగించారు.

# దివ్యాంగులకు పింఛన్ పెంపు ఎప్పుడంటే..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలోనే దివ్యాంగుల పెన్షన్లు పెంచుతామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) హామీ ఇచ్చారు. యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లనే మోదీ ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు. రవీంద్రభారతిలో జ్యోతి వెలిగించి ఇవాళ(మంగళవారం) అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్న ముత్తినేని వీరయ్య, అనిత రామచంద్రన్, శైలజాలకు అభినందనలు చెప్పారు. దివ్యాంగుల సంఘాలకు, కుటుంబ సభ్యులకు పేరుపేరునా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా వికలాంగుల పింఛన్ పెంచట్లేదని ఆరోపించారు. దివ్యాంగులకు నెలకు రూ.300 పించనే మాత్రమే కేంద్రం ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పెన్షన్ల వాటాను పెంచాలని కోరారు. ప్రధాని మోదీకి దగ్గరగా ఉన్న ఎంపీలు, మద్దతుగా ఉండే నాయకులు కేంద్ర ప్రభుత్వం పింఛన్లు పెంచేలాగా చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాలు పింఛన్లు పెంచినా కేంద్ర ప్రభుత్వం ఎందుకు పెంచట్లేదని ప్రశ్నించారు. మహిళల వేషధారణులను కించపరచడం తగదని మంత్రి సీతక్క అన్నారు. 'మనలో ఉన్న లోపాలను చూసి బాధపడొద్దు. బాధను వదిలేసి ముందడుగు వేయాలి. మీ ప్రతిభ చూస్తే మీరు సకలాంగులకు తక్కువేమీ కాదు. చిన్న లోపాన్ని చూసుకుని మానసికంగా కుంగి పోవద్దు. కాళ్లు చేతులు లేకున్నా.. నేడు మీ ప్రతిభను బయటకు తీసుకొచ్చారు. అదే ఆత్మవిశ్వాసంతో అడుగులేయండి. ఆకాశమే హద్దుగా ఎదిగే శక్తి మీ సొంతం. ఆత్మ న్యూనత అవసరం లేదు. అన్ని బాగుండాలి అని కోరుకునే అవకాశం మనకు లేదు. కొందరు దివ్యాంగులుగా పుడతారు, మధ్యలో ప్రమాదాల్లో దివ్యాంగులుగా మారుతారు. అవయవ లోపాలను మన తప్పులుగా భావించి ఆత్మ నూన్యత భావానికి గురికావద్దు. ఆత్మవిశ్వాసంతో అడిగేయండి. ఎంతోమంది ఐఏఎస్ లయ్యారు .తమ మీదస్సుతో ప్రపంచాన్ని మార్చారు. హెలెన్ కెల్లర్ మనకు ఆదర్శవంతంగా ఉన్నారు. దివ్యాంగుల సంక్షేమ హాస్టల్లో చదువుకుని 87 మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో సెలెక్ట్ అవ్వడం గొప్ప విషయం .వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలి. తెలంగాణ ప్రజా

2లో

# కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి మాస్ సవాల్





**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవుతుందని చెప్పారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతున్నాయని చెప్పారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణదారులకు హైడ్రాతో భయం పట్టుకుందని అన్నారు. మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని చెప్పారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డుకు ఎన్ని నిధులు తెస్తారో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ దగ్గర ఉన్న ప్రణాళికలు ఏంటో చెప్పాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మూసీలో నిద్రపోతారో.. మోదీని తీసుకువస్తారో.. వాళ్ల ఇష్టం అని చెప్పారు. తెలంగాణకు మాత్రం కిషన్‌రెడ్డి నిధులు సాధించాలని అన్నారు. తమకు పేరు వస్తుందని కొందరు ఏడుస్తున్నారని మండిపడ్డారు. ఏడ్చే వాళ్ల గురించి తమకు బాధలేదని చెప్పారు. హైదరాబాద్ మునిగిపోతే మోదీ ఒక్క పేసా కూడా ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్





**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఇవాళ(మంగళవారం) కేసు నమోదైంది. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో

2లో

# దివ్యాంగులకు పింఛన్ పెంపు ఎప్పుడంటే..

ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం రూ.50 కోట్లను కేటాయించింది. గతంలో కేవలం కోటి రూపాయలు కేటాయించేవారు. దివ్యాంగుల సంక్షేమం, ఉపాధి కోసం నిధులు వెచ్చిస్తున్నాం. మీకు ప్రత్యేకంగా జాబ్ పోర్టర్లను అందుబాటులోకి తెచ్చాం. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు ఇస్తున్నాం. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. రైతు రుణమాఫీ వంటి వాటికోసం రూ.21 వేల కోట్లు కేటాయించాం. రైతు పంట పండియకపోతే అందరూ ఉపాసం ఉండాల్సి వస్తుంది. అందుకే రైతును ప్రోత్సహించేందుకు రూ.21వేల కోట్ల నిధులు వెచ్చించాం. అందుకే పెన్షన్ పెంపులో కాస్త ఆలస్యం అవుతుంది. ఈ ప్రభుత్వం దివ్యాంగుల కష్టాలు తెలిసిన ప్రభుత్వం. మీ స్వయం ఉపాధి కోసం స్కూటర్లు ఇస్తాం. మీరు ఈర్ష ద్వేషాలు పెంచుకోవద్దు. మనమంతా ఒకే కుటుంబ సభ్యులం. మనల్ని మనం గౌరవించుకోవాలి.. ఒకరికొకరు తోడుగా ఉండి సహకరించుకోవాలి" అని మంత్రి సీతక్క తెలిపారు.

# హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్

పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని పంజాగుట్ట పోలీసులకు చక్రధర్ ఫిర్యాదు చేశారు. దీంతో హరీష్ రావుతో పాటు టాస్క్ ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసుతో పాటు మరికొన్ని తప్పుడు కేసులు నమోదు చేసినా భయపడనని సీఎం రేవంత్‌రెడ్డికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్‌రావు తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడం. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించావు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించావు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించావు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసు ఒకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించావు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించావు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగను" అని హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# విధి నిర్వహణలో క్రమశిక్షణతో మెలగాలి - సీఐ రఘువీర్ రెడ్డి




నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 3) పోలీసులు విధి నిర్వహణలో క్రమశిక్షణతో మెలగాలని సిఐ రఘువీర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగారం సర్కిల్ కార్యాలయంలో ఇటీవల శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లోకి చేరిన నూతన కానిస్టేబుల్ లకు సలహాలు సూచనలు ఇచ్చారు. పోలీస్ లు నిబద్ధతతో పనిచేసి డిపార్ట్మెంట్ గౌరవాన్ని కాపాడాలని, ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకాన్ని కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా నాగారం సర్కిల్ పరిధిలో విధుల్లో జాయిన్ అవుతున్న 20 మంది నూతన కానిస్టేబుల్స్ ను అభినందించారు. ఆయన వెంట ఎస్సై ఐలయ్య రైటర్ వీరన్న సిబ్బంది తదితరులు ఉన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ దేవరుప్పుల మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దేవరుప్పుల మండల కేంద్రంలోని మంగళవారం కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పి చంద్రశేఖర్. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా జి కృష్ణ వ్యవహరించారు. నూతన కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి. ప్రధాన కార్యదర్శిగా పి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఆర్ రాజేంద్రప్రసాద్, జి రజిని, కోశాధికారిగా ఆర్ సుర్జిత్, కార్యదర్శులుగా రమేష్,సిహెచ్ జ్యోతి, జై జ్ఞానంద కీర్తి, ఎల్లయ్య, జిల్లా కౌన్సిలర్లుగా సురేష్ బాబు మాధవి, ఎన్నికైనట్లు ప్రకటించారు,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర రావు మాట్లాడుతూ, టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై రాజులేని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ విద్య రంగా పరిరక్షణకై ఉపాధ్యాయుల ప్రశ్నించే గొంతు అలుగుబెల్లి నరసింహారెడ్డి , మరొకసారి ఎన్నుకోవలసిన అవసరం ఉందని తెలిపారు, 317 జీవో వలన స్థానికత నష్టపోయిన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమతో మెలగాలి - ఎంఈఓ వాసం ప్రభాకర్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 3) దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమతో మెలగాలని నాగారం మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, అనంతరం వారికి ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు దయ, ప్రేమతో మెలగాలన్నారు. దివ్యాంగులను ప్రోత్సహించి వారి ఎదుగుదలకు సహకరించాలన్నారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడాలన్నారు.

వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మారయ్య, కాంప్లెక్స్ హెచ్ ఎం జ్ఞానేశ్వర చారి,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం రాందాస్ నాయక్, విజయ నగర్ కాలని హెచ్ ఎం ఉమామహేశ్వరి , సిడబ్ల్యూఎస్ఎన్ స్పెషల్ టీచర్ మీనా, మండల ఐ ఈ ఆర్ పి బాషా, నాగారం మండల కార్యదర్శి చంద్రశేఖర్, నాగారం పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, రమేష్, మీనా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట్ జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, నగర మేయర్, కమిషనర్



కాజీపేట్ డిసెంబర్ 3 నమస్తే హైదరాబాద్ ప్రజా పాలన విజయోత్సవాలలో వేడుకల్లో భాగంగా హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బాలసముద్రంలో రూ.23.50లక్షలతో నిర్మించిన ఈఫిల్ టవర్ మరియు కాజీపేట జంక్షన్ వద్ద రూ. 28లక్షలతో జంక్షన్ సుందరికరణ పనులను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బాల్దీయ మేయర్ గుండు సుధారాణి కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే , ఈ కారిక్రమంలో జక్కుల రవీందర్ యాదవ్,62 డివిజన్ కార్పొరేటర్, విజయశ్రీ రజాలి 63 కార్పొరేటర్, సంకు నర్సింగ్ రావు 47 డివిజన్ కార్పొరేటర్, బంక సంపత్ ,గుంటి కుమార్,అజగార్,ఇప్ప శ్రీకాంత్,పోగుల సీను, మంతుర్తి బొంద్యాల్ ,దొంగల కుమార్,శివరాం,కూకట్ల రమేష్,రాజకుమార్, భైరబోయిన అశోక్, రాజేష్,రాము భరత్,%+ఔవీజ% అధికారులు, సుశీల్ , రాజవర్ధన్, వెంకన్న.., ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



ధర్మసాగర్ డిసెంబర్ 3 నమస్తే హైదరాబాద్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని దేవునూర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించనైనది ఈ శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి డా.. ఓ.భూమయ్య పెద్దపెండ్యాల పశు వైద్యాధికారి డా..బి.మౌనిక మడికొండ పశు వైద్యాధికారి జి.కరుణాకర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారభించారు . ఈ శిబిరంలో ధర్మసాగర్ పశువైద్యాధికారి ఓ.భూమయ్య మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని ,దీన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు పెద్దపెండ్యాల పశువైద్యాధికారి డా.. బి . మౌనిక, మరియు గంట కరుణాకర్ రెడ్డి పాల్గొని పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించినారు .ఈ శిబిరంలో 59పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితముగా మందులు పంపిణీ చేయనైనధి. 23దూడ లకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్ వైజర్ వై.రాజేశ్వర్ రావు గోపాలమిత్రలు కే.కొమురయ్య , జీ.రజాక్, వలిగే రాజు,అనిల్ మరియు విర్ బ్యాక్ ఫార్మా ప్రతినిది రాజ్ కమల్ పాల్గొని ఉచితముగా మందులు పంపిణీ చేసినారు గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు.

# బాల మల్లేష్ మృతి సిపిఐ కి తీరని లోటు

## సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



హనుమకొండ, డిసెంబర్ 3 (నమస్తే హైదరాబాద్) సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ అకస్మిక మృతి సిపిఐకి తీరని లోటు అని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లాలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బికేఎంయు కామ్రేడ్ బాల మల్లేష్ సంతాప సభ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మునిగాల బిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాల మల్లేష్ చిత్రపటానికి సిపిఐ, బికేఎంయు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి బిక్షపతి ఎర్రజెండా పోరాటాలకు ఆకర్షితులైన విద్యార్థి ఉద్యమంలో పనిచేసిన బాల మల్లేష్ రాష్ట్రస్థాయిలో ఉద్యమాలు నడిపారని గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా పోరాటాలకు బాల మల్లేష్ ఆదర్శంగా నిలిచి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. అతి చిన్న వయసులోనే బాల మల్లేష్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని, బాల మల్లేష్ ఆశయాలను ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే లక్ష్మణ్, బికే ఎంయు రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల ఎల్లేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గోకల రాజయ్య , కాజీపేట్ మండల కార్యదర్శి బొట్టు బిక్షపతి, మునిగాల స్వామి, స్వరూప, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారుల ఐక్యత చాటాలి

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు సందెల సునీల్ కుమార్



హనుమకొండ, డిసెంబర్ 03, ( నమస్తే హైదరాబాద్) స్వరాష్ట్రం, స్వపరిపాలన, నీళ్ళు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవ నినాదాలతో బలిదశ తెలంగాణ ఉద్యమం ఉధ్రుతలూగిందని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సందెల సునీల్ కుమార్ అన్నారు. హనుమకొండలోని హరిత హోటల్లో ఏర్పాటు చేసినటువంటి ఉద్యమకారుల సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా మలిదశ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా అమరుడైనటువంటి శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సందెల సునీల్ కుమార్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలు ఉద్యమంలో పాల్గొన్నాయి.తొలి దశ ఉద్యమంలో 369 మంది అమరులు కాగా, మలిదశ ఉద్యమంలో సుమారు 1300 మంది అమరులయ్యారన్నారు. 2017 వ సంవత్సరంలోనే ఉద్యమకారుల సంఘాన్ని స్థాపించి అనేక కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు. ఉద్యమకారులకు జరుగుతున్నటువంటి అన్యాయాల పైన ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్నామని, దీనికి అందరూ ఉద్యమకారులు కలిసి రావాలని అన్నారు.కొన్ని ఉద్యమ సంఘాలు,ఉద్యమ ఫోరామ్ ల పేరుతో కొత్తగా కొన్ని సంఘాలు పుట్టుకొచ్చి, నిజమైన ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మలి దశ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులంతా ఒకే వేదిక పైకి కలిసి రావాలనేటువంటి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం నాయకులు గుర్రం రఘు, అల్లా బాబు, కాశ బోయిన యాకన్న, ఇమ్మడి రవీందర్, గజ్జి సంతోష్,ముద్దసాని వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నరసింహారెడ్డి, సమ్మన్న, కక్కెర్ల వెంకన్న,ఎడవెల్లి దండయ్య, ఓదెల సమ్మయ్య యాదవ్,కమ్మగాని రమేష్,శంకర్ రావు, కోదండరాం, తుప్పరి పరశురాములు, దూడ మొగిలి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల హక్కులకై సాధనకై పోరాడుదాం

- **జీవో ప్రకారం 5 ఎకరాల భూమిని సొసైటీలకు కేటాయించాలి**
- **కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**
- **గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్**





హనుమకొండ, డిసెంబరు 03 ( నమస్తే హైదరాబాద్) కల్లుగీత కార్మిక హక్కుల సాధనకై పోరాటం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామంలో సొసైటీ అధ్యక్షులు మండల అధ్యక్షుడు బత్తిని నాగరాజు గౌడ్ అధ్యక్షతన సొసైటీ కమ్యూనిటీ హాల్ లో మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర సుధాకర్ గౌడ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ ఫలితంగానే పెన్షన్ పెంపు, సేఫ్టీ మోకులు వచ్చాయని తెలిపారు. గీత కార్మికుల ప్రధాన సమస్యలైన ఐదు ఎకరాల భూమి, గీత కార్మికుడు ఏ విధంగా మరణించిన 10 లక్షల ఎక్స్గ్రేషియా, జిల్లాలో నీరా ప్రాజెక్టులు, గీతా కార్మికులకు తగిన బడ్జెట్ కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక సంఘం పిలుపునిస్తే తక్షణమే స్పందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. అందరం ఐక్యంగా పోరాటం చేసి గీతా కార్మికుల డిమాండ్లను సాధించుకోవాలని మండల అధ్యక్షుడు బత్తిని నాగరాజు గౌడ్ సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు కారంగుల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గట్టు కార్తీక్ గౌడ్ లను మండల కార్యవర్గం సన్మానించారు. ఈ మండల సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు కారంగుల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గట్టు కార్తీక్, వనమాల కనపర్తి సొసైటీ అధ్యక్షుడు మడ్డి శేఖర్ గౌడ్, కొండపర్తి సొసైటీ అధ్యక్షుడు మునిగాల వెంకటేష్ గౌడ్, సింగారం సొసైటీ అధ్యక్షుడు మునగాల శ్రీనివాస్ గౌడ్, నందనం సొసైటీ అధ్యక్షుడు బుర్ర సురేందర్ గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షులు మండల కుమారస్వామి గౌడ్, వల్లాల నాగయ్య గౌడ్, మడ్డి దేవేందర్ గౌడ్, మోడెం కృష్ణమూర్తి గౌడ్, గట్టు మల్లయ్య గౌడ్, దూసరి చేరాలు గౌడ్, దొనికెన వెంకటేశ్వర్లు గౌడ్, మండల శ్రీనివాస్ గౌడ్, పూజారి వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, మోడెం వెంకటేశ్వర్లు గౌడ్, బండి వెంకటేశ్వర్లు గౌడ్, గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం చక్కని అవకాశం

## లక్ష్యంతో పనిచేసి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలి

## తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీను నాయక్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 03: తుంగతుర్తి సర్కిల్ పరిధిలోని తుంగతుర్తి, నూతనకల్ మరియు మద్దిరాల పోలీస్ స్టేషన్లలో నూతన కానిస్టేబుల్స్ 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని 16 మంది పురుషులు మరియు 6 మంది మహిళలు మొత్తం 22 మంది రిపోర్టు చేసిన సందర్భంగా డి. శ్రీను నాయక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, తుంగతుర్తి గారు నూతన కానిస్టేబుల్స్కు శుభాకాంక్షలు తెలిపి విధుల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు ఇచ్చారు. పోలీసు విధులు చాలా ప్రత్యేకమైనవి, ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం చక్కని అవకాశం, లక్ష్యాలు, సవాళ్లతో కూడినది పోలీస్ ఉద్యోగం లక్ష్యం తో పనిచేసి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలి క్రిమినల్స్ పట్ల కఠినంగా ఉండాలి. సమాజంలో పోలీసు విధులు అనేవి చాలా ప్రత్యేకమైనవి, ఇతర శాఖల విధులతో పోలిస్తే పోలీసు డ్యూటీ క్లిష్టమైనది, సవాళ్లతో, లక్ష్యాలతో కూడినది అన్నారు. విధుల నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసు సిబ్బందిపై ఉంటుంది కావున చక్కని యూనిఫాం లో క్రమశిక్షణతో, బాధ్యతగా, ఆదర్శంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని తెలిపినారు. ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం మంచి మార్గం అన్నారు. క్రిమినల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని ఆదేశించారు. సమస్యలతో బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తారు అలాంటి వారికి ధైర్యం, భరోసా కల్పించాలని అన్నారు. మన ప్రవర్తన, మన విధుల వల్ల మన తల్లిదండ్రులకు, పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. క్రమశిక్షణ లేకుండా ప్రజలను ఇబ్బందులు పెడితే శాఖాపరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. లక్ష్యంతో పనిచేసి అక్రమ రవాణాను, అసాంఘిక కార్యకలాపాలను నివారించాల్సిన బాధ్యత మీపై ఉన్నది, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ను అరికట్టడంలో, డ్రగ్స్ నివారించడంలో, సైబర్ మోసాలను నివారించడంలో, మహిళలకు రక్షణ కల్పించడం బాగా పని చేయాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్, నూతనకల్ ఎస్ఐ మహేంద్రనాథ్, మద్దిరాల ఎస్ఐ వీరయ్య గార్లు, నూతన కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# వృత్తిలో గాయపడిన గీత కార్మికులకు ఉచిత వైద్యం..

## సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.. విజయ్ కుమార్



కాజీపేట, డిసెంబర్ 3 నమస్తే హైదరాబాద్ వృత్తిలో గాయపడిన గీత కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తున్నామని, గౌడబిడ్డగా నాకు సంతృప్తి ఇచ్చిన అంశం అని డాక్టర్ శిగ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి రమణయ్య, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హనుమకొండ జిల్లాకు వచ్చిన సందర్భంగా హనుమకొండ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వృత్తిలో గాయపడిన గీతా కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తున్న గౌడబిడ్డ శిగ విజయకుమార్ గౌడ్ ను కాజీపేటలో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ గీత కార్మికులు తమ వృత్తిలో సరేనా ఆదరణ లేకపోవడంతో జీవితం దుర్భలం అవుతున్నదని, అలాంటివారికి హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజా హాస్పిటల్ లో తాటి చెట్లపై పడిన గీత కార్మికులకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్, కాజీపేట మండల అధ్యక్షుడు మోడం రాజేందర్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారు బుర్ర రాజన్ బాబు, అయినవోలు మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్, సోమిడీ సొసైటీ అధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, హనుమకొండ డిపో మాజీ డైరెక్టర్ మోడం సురేందర్ గౌడ్, టి శ్యాం సుందర్, మడ్డి దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ చేసిన కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు



కాజిపేట్ డిసెంబర్ 3 నమస్తే హైదరాబాద్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 47వ డివిజన్ లో విధులు నిర్వహిస్తున్నటువంటి పరిశుద్ధ కార్మికులకు, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు ప్రతి ఒక్కరికి రెండు జతలు చొప్పున యూనిఫాం "దుస్తులు" పంపిణీ చేసిన స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ 47వ డివిజన్ కార్పొరేటర్, సంకు నర్సింగ్ రావు, ఇట్టి కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, బి ఆర్ ఎస్ నాయకులు ఎం డి మతిన్, జవాన్ వెంకటస్వామి, పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గొల్లపల్లి గ్రామ నాయకులు




దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ) తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా దేవరుప్పుల మండలం గొల్లపెల్లి స్టేజి వద్ద ఉన్న శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన శ్రీకాంత్ చారి ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో తీగల సత్యనారాయణ, తీగల పరశురాములు, జక్కి నరసయ్య , గుండ్లపాడు, తీగల మురళి, బట్ట వేణు బట్ట మధు,తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను పరిశీలించిన కార్పొరేటర్ హమీద్ పటేల్



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ :కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఎ బ్లాకులో 20, 21వ నెంబర్ వీధులలో 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం హొకొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హొస్రైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, త్వరిత గతిన రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్ కు సూచించారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ తోపాటు కాంట్రాక్టర్ చంద్రయ్య, స్థానిక సీనియర్ నాయకులు యన్. రూపారెడ్డి, షేక్ ఇమామ్, సయ్యద్ అమీనుద్దీన్, సయ్యద్ ఉస్మాన్, కొడిచర్ల రవి, ఖదీర్, సంతోష్, సంజీవ, నరేష్, నారాయణ తదితరులు ఉన్నారు.

# ఎడ్ల హరిత దశదినకర్మకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రవి ఆయన భార్య ఎడ్ల హరిత దశదినకర్మకు హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. ఎడ్ల హరిత చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రా %శీ%రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ కొల్లూరు సోమన్న, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు,

# పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన కొండల్ రెడ్డి



పోచారం డిసెంబర్ 3 (నమస్తే హైదరబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ కార్యాలయం లో ప్రజా పాలనా విజయోత్సవ కార్యక్రమం లో భాగంగా జోడి మెట్ల చౌరస్తా నుండి మున్సిపల్ కార్యలయం వరకు ర్యాలీ, ముగ్గులపోటీలు నిర్వహించారు విజేతల బహుమతులు అందజేశారు,అనంతరం పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డీయా నాయక్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, సూర్వీ రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, అబ్బావతి నర్సింహా, మోటుపల్లి శ్రీనివాస్, డాక్టర్ అనిల్, డాక్టర్ అనిత, వైద్య సిబ్బంది అంజద్ ఆలి, చక్ర వర్తి, రామేశ్వరీ, లక్ష్మి, నళిని, మాలతి విజయ లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ స్టేడియంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం...



దివ్యాంగులకు వీల్ చైర్స్, చేతి కర్రలను,ట్రై సైకిళ్లను అందజేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : హొప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హొపీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ,డీసీ హొమోహన్ రెడ్డి, డీసీ ముకుంద రెడ్డి,ఎంబీసీ హొచైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. . దివ్యాంగులకు వీల్ చైర్స్, చేతి కర్రలను,ట్రై సైకిళ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దివ్యాంగులను సమాజంలో ఎటువంటి వివక్ష లేకుండా చూడాలని అన్నారు.దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతిఒక్కరూ తోడ్పాటు అందించాలని అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, హొదివ్యాంగులు వారి అవయవలోపాలను లోపాలుగా భావించి అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యాంగులని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మహిళ స్వయం సహాయక గ్రూపు సభ్యులకు రూ.46 కోట్ల 62 లక్షల హొబ్యాక్ లింకేజి రుణాల చెక్కును అందజేశారు. పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రతిఒక్కరు హొసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉషారాణి, మల్లీశ్వరి హొదివ్యాంగులు, నాయకులు ,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సిజిసి సెంటర్ నుండి మేడిపల్లి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ..

**–భారీ ర్యాలీ ద్వారా మంచి సందేశాన్నిచ్చిన సీజీసీ విద్యార్థులు..**
**–జనరల్ సెక్రెటరీ జైనీరోజ్ కుమారి, ప్రిన్సిపల్ రజిని హాజరు**




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ సంతోష్ సదన్, గణేష్ నగర్ పరిధిలోని చైల్డ్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) స్పెషల్ స్కూల్ ఫర్ ఇంటలెక్చువల్ డిజేబుల్డ్ చిల్డ్రన్ డే సెలబ్రేషన్స్, స్కూల్ ప్రాంగణం నుండి మేడిపల్లి పిఎన్టి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి మీదగా ర్యాలీ నిర్వహించారు.డిసెంబర్ 3 తారీకు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అవేర్నెస్ వాక్ ను గణేష్ నగర్ నుండి పిఎన్టి కాలనీ వరకు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ మేరకు చైల్డ్ గైడెన్స్ సెంటర్ జనరల్ సెక్రెటరీ, జైనీ రోజ్ కుమారి,స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్ రజినిలు మాట్లాడుతూ.. డిసెంబర్ 3 ప్రపంచ వికలాంగ దినోత్సవ ప్రత్యేకతను వివరిస్తూ, వికలాంగులకు కూడా సమాజంలో అనేక ప్రత్యేక అవకాశాలు ఉన్నాయని, సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉందని, మీరు ఈరోజు సమాజానికి గర్వంగా చెప్పాలని, పిల్లలను ప్రోత్సహిస్తూ మంచి సందేశాన్ని అందించారు. అదేవిధంగా సమాజంలో ప్రతి ఒక్కరు వికలాంగులను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తూ వారిని ప్రోత్సహించాలని, వారిని చిన్నచూపు చూడకూడదని, వారి సామర్థ్యాన్ని గుర్తించాలని సందేశం ఇచ్చారు. అనంతరం పచ్చ జెండా ఊపి అవేర్నెస్ వాక్ (ర్యాలి) ను ప్రారంభించారు. అందులో భాగంగా ప్ల కార్డ్స్ చూపిస్తూ సమాజానికి ఒక మెసేజ్ ఇచ్చే విధంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ఇంటికే పరిమితం చేయకుండా, వారి కొరకు ఉన్న అన్ని ప్రత్యేక సేవలను వినియోగించుకోవాలని ,తల్లిదండ్రులు కూడా నిరుత్సాహపడకుండా ధైర్యంగా సమాజాన్ని ఎదుర్కోవాలని, మనో నిబ్బరం కలిగి ఉండాలని మంచి సమాచారం సమాజానికి అందించడం జరిగింది. ఈ అవగాహన వాక్ విజయవంతంగా జరగడానికి భద్రత ఏర్పాటు చేసిన మేడిపల్లి పోలీస్ శాఖ వారికి స్కూల్ యాజమాన్యం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మానసిక వైకల్యత కలిగిన పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం కోసం సి.జి.సి నందు అన్ని రకాల తెరపిస్, యాక్టివిటీస్ ఉ న్నాయని తెలిపారు. మరి ముఖ్యంగా ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కూడా ఉన్నారని అన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక పాఠశాల ద్వారా గత 50 సంవత్సరాల నుండి ఎంతోమంది మానసిక వికలాంగులకు మంచి సేవలను అందించారని, అంతేకాకుండా సామర్థ్యం ఉన్న విద్యార్థులకు ఒకేషనల్ ట్రైనింగ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి వారు సరైన ఉద్యోగంలో స్థిరపడేలా వారి కాళ్ళ మీద వారు నిలబడేలా చేస్తున్నామన్నారు. అంటిజం, హైపర్ ఆక్టివిటీ సమస్యలు ఉన్న పిల్లలకి సరియైన ట్రైనింగ్ ఇస్తున్నామన్నారు. పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ గైడెన్స్ ఇస్తూ ఎప్పటికప్పుడు పిల్లల్లో మార్పు వచ్చేలాగా మా స్టాఫ్, సిబ్బంది తదితరులు కౌన్సిలింగ్ తో పాటు వివిధ రూపాల్లో మా ప్రయత్నం చేస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు

# పీర్జాదిగూడలో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ..




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ నగరపాలకసంస్థ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ రాంచందర్ సింగ్ కాలనీ నుండి డెకత్లాన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు సీనియర్ నాయకులు,కమిషనర్,డి ఈ రెవిన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది,స్వయం సహాయక బృందాల సభ్యులు మరియు ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు,నగరపాలక సంస్థ ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

# అప్పు తిరిగి ఇవ్వమన్నందుకు స్నేహితుడిని దారుణంగా.

హైదరాబాద్, డిసెంబర్ 3: నగరంలో దారుణం జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యాపారవేత్త దారుణ హత్యకు గురయ్యాడు. భాగ్యలత అరుణోదయ కాలనీలో నివసించే కాశీరావును మిత్రుడు శేఖర్ గొంతుకోసి హత్య చేశాడు. స్విగ్గి డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న శేఖర్‌కు కాశీరావు నాలుగు లక్షలు అప్పుగా ఇచ్చాడు. అప్పు తిరిగి ఇవ్వమని శేఖర్ ఫ్లాట్‌కు కాశీరావు వెళ్లాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వివాదం చోటు చేసుకుంది. దీంతో తీవ్ర కోపంతో ఊగిపోయిన శేఖర్.. కాశీరావు గొంతుకోసి అక్కడి నుంచి పరారయ్యాడు. అయితే డబ్బు విషయంలో హత్య జరిగిందా లేక మరేదైనా కారణాలు ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్లూ సేకరించే పనిలో పడ్డారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. హత్య అనంతరం శేఖర్ పరారవ్వగా.. అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..